

# నవభూమి హైదరాబాద్

12 జూన్ ,2025 గురువారం|పేజీలు:08

www.epaper.navabhoomi.in


# బర్త్‌డే పార్టీనే..

## ■ కాకపోతే పర్మిషన్ తీసుకోలే

- ■ మంగ్లీ ఎఫ్ఐఆర్ కాపీలో సంచలన విషయాలు.. వెలుగులోకి కీలక అంశాలు
- ■ చేవెళ్ల ఈర్లపల్లి గ్రామ శివారులోని త్రిపుర రిసార్ట్‌లో మంగ్లీ జన్మదిన వేడుకలు
- ■ సినీ పరిశ్రమకు చెందిన యాభై మంది హాజరు..హీరోయిన్ దివీ కూడా..
- ■ రిసార్ట్ నుంచి పెద్ద పెద్ద శబ్ధాలు వస్తున్నాయని,డీజేతో హోరెత్తిస్తున్నారంటూ అర్ధరాత్రి పోలీసుకంట్రోల్‌రూంకు ఫిర్యాదు..మెరుపు దాడి చేసిన పోలీసులు
- ■ గంజాయి సేవించి ఒకరు...విదేశీ మద్యంతో కొందరు కనిపించడంతో కేసు

హైదరాబాద్-నవభూమిబ్యూరో



తెలంగాణ ఫోక్ సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ వ్యవహారం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశంగా మారింది. చేవెళ్లలోని ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్‌లో బుధవారం అర్ధరాత్రి వరకు మంగ్లీ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు మంగ్లీ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖులు సహా దాదాపు 50 మంది హాజరయ్యారు. అర్ధరాత్రి దాదాపు ఒంటి గంట సమయంలో రిసార్ట్ నుంచి పెద్ద పెట్టున శబ్దాలు వస్తున్నాయని, డీజేతో హోరెత్తిస్తున్నారని స్థానికులు పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించడంతో మెరుపు దాడి చేశారు.



ఒక మహిళా ఎస్సై నేతృత్వంలోని పోలీసుల బృందంతో కలిసి త్రిపుర రిసార్ట్‌పై దాడులు చేయగా, సుమారు 10 మంది మహిళలు, 12 మంది పురుషులు డీజే సంగీతానికి అనుగుణంగా నృత్యం చేయడం పోలీసుల కంట పడింది. బర్త్ డే పార్టీ, లిక్కర్, డీజేకి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే పార్టీ నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు.

వారిపై అనుమానంతో డ్రగ్ కిట్లతో అందరికీ టెస్టులు చేయగా ఒకరికి (దామోదర్) గంజాయి పాజిటివ్ గా వచ్చింది. దీంతో అతడిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు.

పార్టీ జరుగుతున్న ప్రదేశంలో పెద్ద మొత్తంలో విదేశీ మద్యం బాటిళ్లు లభించాయి. ఈ మద్యానికి కూడా ఎటువంటి అనుమతులు తీసుకోలేదని తేలింది. ఈ సందర్భంగా గాయని మంగ్లీని ప్రశ్నించగా, పార్టీ నిర్వహణకు, మద్యం వినియోగానికి, డీజే ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకోలేదని ఆమె కూడా అంగీకరించినట్లు సమాచారం.పోలీసులు కార్యక్రమానికి ఉపయోగించిన మద్యం సీజ్ చేసి, ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ పార్టీకి బిగ్ బాస్ ఫేమ్ దివి కూడా హాజరైంది. ఈ క్రమంలో తాను స్పందిస్తూ.. బర్త్ డే పార్టీకి పిలిస్తే వెళ్లాను కానీ, ఆ గంజాయి కేసులో తనకు సంబంధం లేదని చెప్పుకొచ్చింది. నేను తప్పు చేశాను అని ప్రూఫ్స్ ఉంటే నా పేరు పెట్టండివ కానీ, ఎలాంటి ప్రూఫ్స్ లేకుండా నా ఫోటోలు పెట్టి నెగెటివ్ గా చేస్తే నా కెరీర్ కు ఎంత ఇబ్బంది అవుతుంది. దయచేసి నా ఫోటోలను తీసేయండి అంటూ చెప్పుకొచ్చింది దివి.

కాగా తనకు పర్మిషన్ తీసుకోవాలన్న విషయం తెలియదని, ఈ పార్టీలో తన తల్లితండ్రులు కూడా ఉన్నారని, వాళ్లున్నప్పుడు డ్రగ్స్,గంజాయి ఎలా తెస్తారని మంగ్లీ ఒక వీడియో విడుదల చేశారు.

ప్రముఖ గాయని మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా చేవెళ్లలోని ఓ రిసార్ట్‌లో మంగ్లీ బర్త్‌డే వేడుకలపై ఎస్‌వోటీ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులూ లేకుండా పుట్టిన రోజు పార్టీ నిర్వహించడం, మద్యం సరఫరా చేయడం, గంజాయి సేవించిన వ్యక్తి పట్టుబడడంతో మంగ్లీ సహా నలుగురిపై కేసు పెట్టారు. సీఐ భూపాల్ శ్రీధర్ కేసు వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లిలోని త్రిపుర రిసార్ట్‌లో సింగర్ మంగ్లీ అలియాస్ సత్యవతి మంగళవారం రాత్రి తన బర్త్‌డే వేడుకలు జరుపుకొన్నారు.

# రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం

- ■ సొరంగం పనుల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు
- ■ సైనిక హెలికాప్టర్ల సాయంతో ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వే నిర్వహిస్తాం
- ■ రక్షణ శాఖ సహాయం కోరాం...
- ■ కేంద్రం అంగీకరించింది: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సొరంగం ప్రమాద మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకున్నామని, ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ఠ ప్రణాళికతో ముందుకెళుతున్నామని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ఆయన రక్షణ శాఖ అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం నిడివి 44 కిలోమీటర్లు ఉండగా, ఇప్పటికే 35 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. మరో 9 కి.మీ. అటవీ ప్రాంతంలో ఉండడంతో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సహాయం కోరగా అంగీకరించారని చెప్పారు. ఆ ప్రాంతం పులుల అభయారణ్యంగా ఉన్నందున ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వే చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీనికోసం కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థ మాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యుటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పరీక్షిత్ మెహరా రెండేళ్లపాటు కొనసాగుతారని చెప్పారు.

ఎస్ఎల్‌బీసీతో పాటు దేవాదుల, సీతారామ తదితర ప్రాజెక్టుల పనుల్లో ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు. జనరల్ హర్పాల్ సింగ్ గౌరవ సలహాదారుగా ఉంటారన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని చెప్పారు. వాటిని హెలికాప్టర్‌కు అమర్చి సొరంగం నిడివి 44 కి.మీ మేర భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితిని అంచనా వేయొచ్చన్నారు. 9 కి.మీ. మేరకే సొరంగం పనులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మొత్తం 44 కి.మీ. సర్వే చేయాలని నిర్ణయించామని తెలిపారు. జూలై 12 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

# దిగ్బంధనంలో బీఆర్‌కే భవన్



**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్‌కే భవన్‌ను పోలీసులు దిగ్బంధనం చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నారు. బీఆర్‌కే భవన్‌కు వచ్చే మూడు మార్గాలను పూర్తిగా మూసివేశారు. బీఆర్‌కే భవన్‌తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.

కేసీఆర్‌కు మద్దతుగా రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివస్తున్నారు. వచ్చిన కార్యకర్తలు ఎవరిని కూడా లోపలికి రాకుండా అడ్డుకుంటున్నారు. సర్కార్ వందల సంఖ్యలో పోలీసులు మోహరించి ఇక్కడ యుద్ధ వాతావరణ సృష్టిస్తుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పోలీసుల తీరుపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

## కేసీఆర్‌ను కలిసిన ఎంపీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 11:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోస్ ముందు హాజరయ్యేందుకు బయలుదేరిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు..ఎర్రవెల్లి నివాసం నుంచి బయలుదేరిన ఆయన వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

## ఆరో తరగతి నుంచి 12వ తరగతి వారికోసం ఐఐటి నీట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 11:**డాక్టర్ శ్రీమతి పద్మజా రెడ్డి ఐఐటీ నీట్ కోచింగ్ లో సాధించిన అత్యుత్తమ ఫలితాలను దృష్టిలో పెట్టుకొని సరూర్ నగర్ హుడా కాంప్లెక్స్ లో ఉన్నటువంటి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బిల్డింగ్ లో ఆరవ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు ఐఐటి నీట్ శిక్షణ తరగతులను ఈ సంవత్సరం ప్రారంభించనున్నారు. మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ప్రతి విద్యార్థిలో అద్భుతమైన ప్రతిభా సామర్థ్యాలు ఉంటాయి. వాటిని బయటికి తీసే విధానాన్ని బట్టి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చు ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత ఒకసారిగా వారికి ఐఐటి నీట్ వంటి కోచింగ్లు అందించి వాటిలో విజయం సాధించాలని చూస్తున్నప్పుడు వారికి అది ఒక సమస్యగా మారుతుంది. విద్యార్థుల చదువుతోపాటు ఆరో తరగతి నుంచి ఐఐటి నీట్ కి సంబంధించినటువంటి బేసిక్ అంశాలతో ముందుకు తీసుకెళుతున్నప్పుడు ఇంటర్మీడియట్ తర్వాత వారు ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించగలుగుతారు దీనిని దృష్టిలో పెట్టుకొని శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

## శెట్టిబలిజలకు మద్దతుగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ ర్యాలీ

**కూకట్‌పల్లి, జూన్ 11, (నవభూమి ప్రతినిధి) :** శెట్టిబలిజ కులాన్ని బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ తులసి వనం నుంచి బీసీ కమిషన్ కార్యాలయం వరకు శెట్టిబలిజ కులస్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరి రావు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ...పదేళ్లుగా రిజర్వేషన్లు కోల్పోయిన శెట్టిబలిజ కులస్థుల పరిస్థితిని ప్రభుత్వం గమనించాలి. గతంలో 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించగా, అప్పటి సీఎంకు వినతిపత్రం ఇచ్చినప్పటికీ చర్యలు చేపట్టలేదు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు బీసీ కమిషన్‌కు వినతి ఇవ్వడం ద్వారా బీసీ జాబితాలో చేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసియు సేన జాతీయ అధ్యక్షుడు పెచ్చెట్టి మురళీ రామకృష్ణారెడ్డి, వై ఎఫ్ సి ఏ రక్షణ సమితి అధ్యక్షుడు చెల్లుబోయిన ఏసుబాబు, గాజులరామారం శెట్టిబలిజ సంఘ అధ్యక్షుడు రాయుడు గణపతి, కొండాపూర్‌సంఘ అధ్యక్షుడు చెల్లుబోయిన హరిబాబు పాల్గొన్నారు.





# గ్రామ గ్రామాన మన ఆలోచన సాధన సమితి

◆ రాష్ట్ర కమిటీని ప్రకటించిన కటకం నర్సింగరావు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 11 జూన్** మన ఆలోచన సాధన సమితి మాస్ సంవత్సర కాలం నుండి, బిసి కులాలలో చైతన్యం తీసుకురావడానికి, తెలంగాణలో ఉన్న మేధావులు విద్యావేత్తలు ఉద్యోగస్తులతో, వివిధ కుల సంఘాల నాయకులతో అనేక చర్యలు సమావేశంలో నిర్వహించిన తర్వాత అందరి సూచనలు సలహాల మేరకు మన ఆలోచన సాధన సమితి అనే సంస్థను ఏప్రిల్ 15 :2025 నాడు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఘనంగా ఆవిర్భావం, చేసుకోవడం జరిగింది.మన ఆలోచన సాధన సమితిలో ముఖ్యంగా సమావేశం నిర్వహించి గ్రామాలలో ఉన్న బీసీ కులవృత్తులు చేసుకునే వారిని రాజకీయంగా ఆర్థికంగా సామాజిక పరంగా చైతన్య పరచడం జరుగుతుంది. గ్రామ గ్రామాన మన ఆలోచన సాధన సమితి విస్తరించిన ఉద్దేశంతో రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయాలని అనుకోవడం జరిగింది. కావున ఈ సమావేశంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు రాష్ట్ర కమిటీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర కమిటీ మాస్ గౌరవ అధ్యక్షులు : గడ్డం నరసింహ గౌడ్ దొంత ఆనందం పూస నరసింహ బెస్త అధ్యక్షులు : కటకం నర్సింగ్ రావు ఉపాధ్యక్షులు : నేరెళ్ల దేవేందర్ తడక యాదగిరి గుండ్ల ఆంజనేయులు గౌడ్ గుంటిపాటి వెంకట్ కోరంగి దుర్గారాణి రజక క్యాటూరు విద్యాసాగర్ ముదిరాజ్ పంతంగి విటలయ్య గౌడ్ సత్యనారాయణ చారి సంఘం రామేశ్వర్ నేత ఆమంచి అంజయ్య రజక భరద్వాజ్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శులు : బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్ గోదా మల్లికార్జున్ గౌడ్ కార్యదర్శులు :గునిగంటి చంద్రశేఖర్ గౌడ్ గౌటీ రమాదేవి గంగపుత్ర వట్టిపల్లి వెంకటేష్ రజక పానుగంటి రవి మేరు గాది కృష్ణయ్య నాయి ఇనబోలు శ్రీనివాస్ ముదిరాజ్ అడ్వకేట్ మాదం పద్మజా దేవి యాదవ్ పన్నీరు సత్యం పూసల





ఆలేటి యాదగిరి సాగర్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు :నక్క కాశీనాథ్ నేత చుక్కల సత్యనారాయణ గంగపుత్ర ప్రచార కార్యదర్శులు :పెద్దపుర బ్రహ్మయ్య రజక జక్కుల బాలరాజు యాదవ్ పెండెం లక్ష్మణ్ నేత కొంపోజు నరహరి చారి శ్యామల యాదగిరి వంశరాజ్ అధికార ప్రతినిధులు: సిలివేరు శంకర్ ప్రజాపతి మంగలి పెల్లి శంకర్ గంగపుత్ర ఆవుల వెంకట్ యాదవ్ రాష్ట్ర కమిటీ ఎన్నికను అధికారికంగా ప్రకటించాము అని మీడియా కు తెలియజేశారు కటకం నర్సింగ్ రావు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వలన

# ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి

◆ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి

◆ విశ్వవిద్యాలయ ఉపకులపతి, ప్రముఖ పారిశ్రామిక నిపుణుల సందేశం

**కూకట్ పల్లి, జూన్ 11, (నవభూమి ప్రతినిధి) :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వలన అనేక సంస్థల్లో ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని జెఎన్ టి యు హెచ్ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ఆపర్చునిటీస్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ గ్లోబల్ ఇండస్ట్రీ ట్రెండ్స్ అనే అంశంపై మంగళవారం విశ్వవిద్యాలయం న్యూ సెమినార్ హాల్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం గణనీయంగా మారుతున్న ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు వేగంగా వస్తున్నా, అదే స్థాయిలో అవి త్వరితంగా తగ్గే ప్రమాదం కూడా ఉందన్నారు. ఓ ప్రముఖ కంపెనీలో ఏఐ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడం వల్లే కొంతమంది ఉద్యోగాలు కోల్పోయిన ఘటనను ఆయన ఉదాహరణగా వివరించారు. ఇదిలా ఉండగా, కోర్ ఇంజినీరింగ్ శాఖలు అయిన మెకానికల్, సివిల్, పెట్రోలియం రంగాలలో అనుభవం పెరిగిన కొద్దీ ఉద్యోగ భద్రత, నైపుణ్యాలకు గణనీయంగా విలువ పెరుగుతుందని చెప్పారు. సమీపంలో ఉన్న ఓ పెట్రోలియం డిజైన్ సంస్థ ఐదుగురు ఉద్యోగులతో ప్రారంభమై, ఐదేళ్లలో 800 మందికి పైగా ఉద్యోగులు పనిచేసే స్థాయికి ఎదిగిన ఉదాహరణను గుర్తు చేశారు. ఇలాంటి సంస్థలు సామాజిక బాధ్యత కార్యక్రమాల (సి ఎస్ ఆర్) ద్వారా విద్యార్థులకు శిక్షణ, అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏ ఎన్ ఎస్ వై ఎస్ లాంటి సాఫ్ట్‌వేర్‌ల వాడకం వల్ల డిజైన్ పనులలో వేగం, ఖచ్చితత పెరిగినదని వివరించారు.సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న బెల్కాన్ యూఎస్ఏ సంస్థ గ్లోబల్ స్ట్రాటజీ, సేల్స్ ఆపరేషన్స్ లీడర్ మరియు ఎస్ జి ఏరోస్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ మున్నంగి మాట్లాడుతూ...ఇప్పటి మెకానికల్ ఇంజినీరింగ్ అనేది కేవలం మెషిన్లు, ప్రొడక్షన్ అనే పరిమితి దాటిపోయి, డిజిటల్ రంగాల్లోను ముడిపడి విస్తృత అవకాశాలు అందిస్తోందని అన్నారు. పరిశ్రమల్లో ప్రాధాన్యత పెరుగుతున్న పలు ఆధునిక సాంకేతిక అంశాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. డిజిటల్ ట్విన్స్, సిమ్యులేషన్ టెక్నాలజీ, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, 3డి ప్రింటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ఇవన్నీ పరిశ్రమల పనితీరును సమూలంగా మార్చుతున్నాయని తెలిపారు. విద్యార్థులు తమ ఫండమెంటల్స్‌పై పట్టు సాధించి, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరిశ్రమలు వెళు న్న దిశను అర్థం చేసుకొని, తాము కూడా ఆ మార్పుకు అనుగుణంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. బాలు నాయక్, డా. పి. భ్రమర, డా. ఈ. రామ్జీ, శ్రీ ఎం.టి. నాయిక్, డా. ఎం. ఇందిరా రాణి తదితర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా మెకానికల్ విభాగాధిపతి డా. ఎస్. నాగ సరదా వ్యవహరించగా, చివరలో ఆమె ఓట్ ఆఫ్ థాంక్స్ ప్రకటించారు. విశ్వవిద్యాలయం తరఫున నవీన్ మున్నంగి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆయన ప్రసంగం విద్యార్థులకు పరిశ్రమల దిశగా స్పష్టమైన దృక్పథాన్ని అందించిందని పేర్కొంది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశ్రమల అభివృద్ధి దిశగా అవగాహన పెంచడం, ప్రస్తుత పారిశ్రామిక ధోరణులపై దృష్టిని కేంద్రీకరించడం లక్ష్యంగా చేపట్టారని తెలిపారు.



## డాక్టర్ కడారి మాధవి చంద్రశేఖర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు




**హైదరాబాద్-నవభూమి:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ అధినేత డైరెక్టర్ డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ మాధవి రెడ్డి ఈ ప్రత్యేక ధన్యవాదాలు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఆశయంతో ఏర్పాటు చేసినటువంటి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ గత 25 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతున్నది వారి ఆశయ సంకల్పంతో కలిసి ముందుకు ప్రయాణం చేయాలని అటువంటి భావన కలిగి హైదరాబాదు నందు కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతున్నది ఒక వ్యక్తి ఉన్నత స్థాయిలో ముందుకెళ్తున్నప్పుడు తోడుగా ఉండి ఆశయ సాధన కోసం సహకరించిన వారిలో డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి మాధవి రెడ్డి చూపించిన సహాయం మార్గదర్శకం చాలా గొప్పది అందుకే వాడితో కలిసి ఒక లక్ష్యం వైపు ప్రయాణం చేయడం జరుగుతున్నది.

## మందముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీలకు మంచి రోజులు

### నెమలి అనిల్ కుమార్

### మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మెషిన్ల పంపిణి



**ఉప్పల్ -నవభూమి:** గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మెషిన్లను పంపిణి చేయడం జరిగింది,ఈ సందర్భంగా మహిళా మైనారిటీ సోదరీమణులు తమకు అండగా నిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా,అమలుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చేపట్టిన పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు.

## కెజిఎఫ్ జాతీయ అధ్యక్షుడిని సన్మానించిన బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 11, (నవభూమి ప్రతినిధి)**: కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కె.జి.ఎఫ్) జాతీయ అధ్యక్షుడు కుసుమ కుమార్‌ను బుధవారం ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజా ప్రయోజనాల దృష్టితో పార్టీ దిశానిర్దేశాన్ని కొనసాగించాలని అభిప్రాయపడ్డారు.

### తప్పు చేస్తే చట్టం ముందు

# ఎవ్వరూ అతీతులు కారు

◆ ప్రజా సొమ్ము ఖర్చు చేశారు.. కాబట్టి కమిషన్ ముందు హాజరు కావాల్సిందే-ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం






**ఉప్పల్ -నవభూమి:** ప్రజా సొమ్ము ఖర్చు చేసిన సందర్భంలో కమిషన్ ముందు హాజరుకావడం అనివార్యమని,లక్షల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణ ఎదుర్కొనడాన్ని తప్పుగా భావించకూడదని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు.కేవలం కేసీఆర్ విచారణకు హాజరైనందుకే కొందరు రాద్ధాంతం చేయడం సమంజసం కాదని ఆయన విమర్శించారు.బుధవారం నాంపల్లిలోని టి.జె.ఎస్ రాష్ట్ర కార్యాలయంలో జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది.ఈ సభకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కోదండరాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ, "తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే. కేసీఆర్ కట్టిన కాలేశ్వరం కూలిపోయి అప్పు మాత్రం మిగిలింది అని అన్నారు. కమిషన్ ముందు హాజరై నిజాలు చెప్పడం కేసీఆర్ బాధ్యత" అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యలను వింటోందని, గత ప్రభుత్వంలో అలాంటి అవకాశం కూడా రాలేదని వ్యాఖ్యానించారు.గ్రేటర్ హైదరాబాద్‌లోని సమస్యల పరిష్కారానికి నగర కమిటీ శ్రేణులు కృషి చేశారు. రానున్న రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జన సమితి మరింత క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు.ప్లీనరీ సమావేశానికి ముందుగా గోషామహల్ లో కోదండరాం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఆచార్య జయశంకర్ కు పూలమాల వేసి నివాళులర్పించి, అమరవీరులను స్మరిస్తూ కళాకారుల ఆటపాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు.ఈ సభలో పార్టీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు,నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్,పల్లె వినయ్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మహిళా జన సమితి అధ్యక్షురాలు లక్ష్మి,కార్యదర్శి పుష్పలత గౌడ్,రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, ముజాయుద్దీన్,నగర నాయకులు అఫ్జల్, ఇస్మాయిల్,రవికాంత్, ఎం.లక్ష్మణ్,జైపాల్ రెడ్డి, జహీర్,జహురుద్దీన్, మెరుగు శ్రీనివాస్ యాదవ్,కాకునూరి సుధాకర్, గోవింద్,సురేష్, రమేష్,మాణిక్యం,శివలక్ష్మి,ఇంద్రాణి,రాజు, సుమంత్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ డివిజన్‌గా మచ్చ బొల్లారం

◆ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ◆ రాయల్ ఎన్‌క్లేవ్ - రోడ్లు అభివృద్ధి పనులు ప్రారంభం

**అల్వాల్ నవభూమి ప్రతినిధి, జూన్ 11:** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని రాయల్ ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 6 మరియు రోడ్ నెం. 2 వద్ద సిసి రోడ్ అభివృద్ధి పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయని, మొత్తం ?49.5 లక్షల వ్యయంతో ప్రారంభించబడానికి తాము సంతోషిస్తున్నామని మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. బుధవారం పనులు అధికారులు కాలనీవాసులతో కలిసి అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని మరియు కాలనీలో 90 శాతం కంటే ఎక్కువ ఆక్యుపెన్సీతో, ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనది మరియు సకాలంలో జరిగింది వివరించారు. ఈ కాలనీలోని మహిళలు ముందుగానే సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వివరించారు. సంబంధిత పనులు అనుమతి పొందడంలో మరియు ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. కార్యక్రమంలో కాలనీవాసులు సురేందర్, శ్రీనివాస్ ఆర్డీ, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రావు, నాగి రెడ్డి, రాజు, అశోక్, రామలింగం, చైతన్య, స్వప్న, వీణ, శీర్ష, భారతి, అనిత, గీత, మంజుల, అరుణ, పద్మ, మల్లేశ్వరి, ప్రమిళీత, సురేందర్‌రావు, నాగిరెడ్డి, రాజు, అశోక్, రామలింగం, సురేందర్, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రావు వంటి అనేక మంది నిబద్ధత కలిగిన నివాసితులు మరియు నాయకుల సమిష్టి కృషి మరియు బలమైన ప్రమేయం ఫలితంగా ఈ ఘనత సాధించా మని రాజ్ చెప్పారు. 133వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు వారి క్రియాశీల మద్దతు ద్వారా పనులు చేపడుతున్నామని వివరించారు.సురేందర్ రెడ్డి, నవీన్, లడ్డు, కొండల్ రెడ్డి, స్వామి, విష్ణు, సందీప్, ఆనంద్, రమేష్, వెంకటేష్ గౌడ్, రాము, సెల్వరాజ్, ప్రభాకర్ , కరుణాకర్, సురేందర్, నర్సింహ, దేవా తదితరులు, వారి ఐక్యత, ప్రాతినిధ్యం మరియు చిత్తశుద్ధి గల ప్రయత్నాలు రాయల్ ఎన్‌క్లేవ్ పురోగతికి శక్తినిచ్చే శక్తివంతమైన సమాజ స్ఫూర్తిని ప్రతిబింబిస్తామని జితేంద్ర నాథ్ చెప్పారు







# అల్వాల్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన తహసిల్దార్ రాములు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 11:** అల్వాల్ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన తహసిల్దార్ రాములు .మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అనివార్య కారణాలవల్ల హాజరు కానందున ఎమ్మార్వో రాములు చేతుల మీదుగా 90 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సకాలంలో అప్లికేషన్లు ఇచ్చి లబ్ధి పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి తుమ్మలను కలిసిన బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 11, (నవభూమి ప్రతినిధి) :** టిపిసిసి ఉపాధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. నూతన పదవిలో విజయవంతంగా కొనసాగాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించేలా కృషి కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శివచౌదరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి సందర్భంగా అల్పాహారం పంపిణీ



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూన్ 11:** లైన్స్ క్లబ్ ఆఫ్ మేడ్చల్ ఆధ్వర్యంలో విజయ గణపతి దేవాలయం అల్వాల్ ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని అల్పాహారం బాటసారులకు అందజేశారు. ప్రతి పౌర్ణమి రోజు అల్పాహారం అందజేయుట లక్ష్యం పెట్టుకుంటున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ మెంబర్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్ బాలసుధన్ ,శ్రీధర్ రెడ్డి నాజ్, సిమర్జిత్ సింగ్ , శ్రీనివాస్ రెడ్డి , అరవింద్ , సురేందర్ రెడ్డి డింపుల్ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ బాడీ వాష్ కంటే ఫోమ్ బాడీ వాష్

# ఎందుకు మంచి ఎంపికగా నిలుస్తుంది

**ఖైరతాబాద్ జూన్ (11 నవభూమి ప్రతినిధి)** సాధారణ బాడీ వాష్ కంటే ఫోమ్ బాడీ వాష్ ఎందుకు మంచి ఎంపికగానిలుస్తుందిరచయిత: సందీప్ నాయక్, గ్లోబల్ హెడ్- పర్సనల్ కేర్ అండ్ హెూమ్ కేర్, గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్బాడీ వాష్ ను ఎంచుకునే విషయానికి వస్తే, అందుబాటులో అనేక అవకాశాలు కనిపిస్తుంటాయి. కానీ వీటిలోనూ అత్యంత ప్రజాదరణ పొందిన ఎంపికలలో ఫోమ్-ఆధారిత బాడీ వాష్ లు, సాంప్రదాయ జెల్ లేదా లిక్విడ్ బాడీ వాష్‌లు ఉంటాయి. ఫోమ్ బాడీ వాష్ లు వాటి తేలికైన ఆకృతి, వాడుక పరంగా సౌలభ్యం మరియు సమర్థవంతమైన ఫార్ములాకారణంగా వేగంగా ప్రజాదరణ పొందుతున్నాయి.కానీ ఫోమ్ బాడీ వాష్ కేవలం లగ్జరీ గురించి మాత్రమే కాదు, ఇది మీ చర్మానికి తెలివైన ఎంపిక, ఎక్కువ మంది ఎందుకు ఇటువైపు మారుతున్నారో చూసి మీరు కూడా అలా చేయాలనుకోవచ్చు.సున్నితమైన చర్మం కలవారుఫోమ్ బాడీ వాష్ లు సాధారణంగా ప్రామాణిక జెల్ క్లీన్సర్ల కంటే ఎక్కువ మాయిశ్చరైజింగ్ మరియు స్కిన్ కండిషనింగ్ పదార్థాలను కలిగి ఉంటాయి. జెల్ బాడీ వాష్ లు (సోడియం లారిల్ సల్ఫేట్) (సోడియం లారెత్ సల్ఫేట్) వంటి సర్ఫ్యాక్టెంట్ లను ఉపయోగిస్తాయి, ఇవి చర్మాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా పనిచేసినప్పటికీ, కొన్నిసార్లు, ముఖ్యంగా పొడి లేదా సున్నితమైన చర్మం ఉన్నవారికి కి అవి కాస్త ప్రతికూల ఫలితాలను ఇచ్చే అవకాశాలు ఉంటాయి. అవి చర్మంలోని సహజ నూనెలను మరింత తీవ్రంగా తొలగించగలవు. చర్మాన్ని పొడిగా లేదా చికాకు పెట్టేలా చేస్తాయి.మరోవైపు, ప్రత్యేకంగా రూపొందించిన తీరు వినియోగ పద్ధతి కారణంగా ఫోమ్ బాడీ వాష్ లు తక్కువ కఠినంగా ఉంటాయి. అవి మాయిశ్చరైజింగ్ ఏజెంట్లను కలిగి ఉంటాయి, ఇవి చర్మాన్ని తేమతో కూడి, మృదువుగా ఉంచడానికి సహాయపడతాయి. సింథాల్ ఫోమ్ బాడీ వాష్ వంటి పరిమితమైన కానీ ప్రభావవంతమైన ఎంపికలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. నురుగుతో కూడిన, తేలికైన, గాలితో కూడిన స్థిరత్వం సున్నితమైన, సులభమైన అప్లికేషన్ ను సాధ్యం చేస్తుంది, గట్టిగా స్క్రబ్బింగ్ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది మరియు చర్మం సహజ రక్షణ అవరోధం సమతుల్యతను కాపాడుతుంది.రెగ్యులర్ జెల్ క్లీన్సర్లను ఒట్టి చేతులతో ఉపయోగించినప్పుడు నురుగు కోసం అధిక ప్రయత్నం చేయాల్సిన అవసరం వుంది. ఇది అధిక వినియోగానికి దారితీస్తుంది మరియు లూఫా వాడకాన్ని తప్పనిసరిచేస్తుంది. మరోవైపు, ఫోమింగ్ బాడీ వాష్ లు ప్రీ-ఫోమ్డ్, అప్లై చేయడానికి సులభమైన మోతాదును ఉత్పత్తి చేస్తాయి, ప్రతిసారీ మెరుగైన పరిశుభ్రతను అందిస్తాయి.వేగంగా శుభ్రపరుస్తుంది, నీటిని ఆదాచేస్తుందిఫోమ్ బాడీ వాష్ తో శుభ్రం చేయడం సులభం. ఇప్పటికే నురుగుతో కప్పబడిన బాటిల్ నుండి నురగ బయటకు వస్తుంది. కాబట్టి ఇది త్వరగా వ్యాపిస్తుంది, సులభంగా కడుగుతుంది. జెల్ వాష్ లను శుభ్రంచేయడానికి కొంచెం అదనపు నీరు, సమయం పట్టవచ్చు.విలాసవంతమైన ఇంద్రియ అనుభవం నేడు చర్మ సంరక్షణ అనేది ఫలితాల గురించి మాత్రమే కాదు, అనుభవం మీకు ఎలా అనిపిస్తుందో దాని గురించి, ఫోమ్ బాడీ వాష్ లు ఆనందం అందించడంలో, రోజువారీ దినచర్యను బుద్ధిపూర్వక స్వీయ-సంరక్షణ ఆచారంగా మార్చడంలో తోడ్పడతాయి.స్మార్టర్ ప్యాకేజింగ్, తక్కువ వ్యర్థాలు ఫోమ్ బాడీ వాష్ వెనుక ఉన్న ఆవిష్కరణ సూత్రీకరణ వద్ద ఆగదు, ఇది ప్యాకేజింగ్ వరకు,స్మార్టర్ ప్యాకేజింగ్, తక్కువ వ్యర్థాలుఫోమ్ బాడీ వాష్ వెనుక ఉన్న ఆవిష్కరణ సూత్రీకరణ వద్ద ఆగదు, ఇది ప్యాకేజింగ్ వరకు విస్తరించింది. చాలా ఫోమ్ క్లెన్సర్ లు ఎయిర్- పంప్ లేదా ప్రెషరైజ్డ్ డిస్పెన్సర్ లలో వస్తాయి, ఇవి నియంత్రిత, ముందుగా లాథర్ చేయబడిన ఉత్పత్తిని అందిస్తాయి. ఈ డిజైన్ అధిక వినియోగాన్ని నిరోధిస్తుంది, ఉత్పత్తి వ్యర్థాలను తగ్గిస్తుంది, వినియోగదారులు ప్రతి బాటిల్ నుండి ఎక్కువ ప్రయోజనం పొందడంలో సహాయపడుతుంది.అత్యుత్తమ రేపటి కోసం అత్యుత్తమ శుభ్రత ఫోమ్ బాడీ వాష్ అనేది జెల్ కు ప్రత్యామ్నాయం కంటే ఎక్కువ. ఇది నేటి వినియోగదారుల కొన్ని ముఖ్యమైన అవసరాలను తీరుస్తుంది. మీకు సున్నితమైన చర్మం ఉందా, మీ నీటి వినియోగాన్ని తగ్గించాలని చూస్తున్నారా లేదా మీ షవర్ అనుభవాన్ని మెరుగుపరచుకోవాలనుకుంటున్నారా, ఫోమ్ బాడీ వాష్ మీకు అత్యుత్తమ ఎంపిక,కాబట్టి, మీరు తదుపరిసారి కొత్త బాడీ వాష్ కోసం చూస్తున్నప్పుడు, ఫోమ్ కు మారడాన్ని పరిగణించండి. ఇది కేవలం తెలివైన ఎంపిక కాదు. ఇది మీ చర్మానికి ప్రయోజనం చేకూర్చే, వనరులను సంరక్షించే మరింత పర్యావరణ అనుకూల గ్రహానికి మద్దతు ఇచ్చే ఎంపిక.

# హౌసింగ్ బోర్డు భూముల వేలంపై బీజేపీ ఆగ్రహం

◆ **కెపిహెచ్‌బి కాలనీలో బీజేపీ నేతల అరెస్ట్**

**కూకట్‌పల్లి, జూన్ 11, (నవభూమి ప్రతినిధి) :** పేదలకు చెందాల్సిన కూకట్పల్లి హౌసింగ్ బోర్డు భూములను వేలం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తుందని ఆరోపిస్తూ బుధవారం కెపిహెచ్బి కాలనీలో బిజెపి శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న కూకట్పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు స్టేషన్‌కు వెళ్లి అరెస్టైన పార్టీ శ్రేణులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఉండాల్సిన భూములను వేలం వేసి వ్యాపారం చేస్తోందన్నారు. ప్రజల నమ్మకాన్ని మోసం చేసి గెలిచిన ఈ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన మా కార్యకర్తలపై పోలీసులు దౌర్జన్యం చేయడం తీవ్రంగా ఖండించదగినదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా భూములను ఇందిరమ్మ ఇండ్ల కోసం గానీ, కాలనీ ప్రజల అవసరాల కోసం పార్కులు, సదుపాయాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మధు గౌడ్, బాలాజీ నగర్





115వ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, గోపి, గురుప్రసాద్, తోట రమేష్, వెంకటరమణ, సత్యనారాయణ, రాములు, అనిల్, అనూష్, రేవతి, రేణుక తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26 కులాలను తిరిగి చేర్చుకోవాలంటూ బహిరంగ విచారణ నేడు చివరిరోజు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 11:** బీసీ కమిషన్ ఛైర్మన్ శ్రీ జి. నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, శ్రీమతి బాలలక్ష్మి రంగు, డిప్యూటి డైరెక్టర్ శ్రీ యు. శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ శ్రీ జి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.నేటి బహిరంగ విచారణలో 64 ప్రతినిధుల బృందాలను కమిషన్ విచారించడం జరిగింది. మొత్తంగా మూడు రోజుల విచారణలో 133 బృందాలను కమిషన్ విచారణ చేయడం జరిగింది.పొందర, శెట్టిబలిజ, కొప్పుల వెలమ, పొలినాటి వెలమ, కళింగ కులానికి చెందిన వారు కమిషన్ ముందు హాజరై తమ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆమదాలవలస నియోజకవర్గం ఎం.ఎల్.ఏ. కూన రవికుమార్ కళింగ కులం తరపున మాట్లాడడం జరిగింది.మరోవైపు తెలంగాణ బిసి-ఎ గ్రూపునకు చెందిన పలు కులాల ప్రతినిధులు



తొలగించబడిన 26కులాలను తిరిగి చేర్చుకోవద్దని కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కక్కిరేని చేతన హరీష్



**ఉప్పల్-నవభూమి:**హబ్సిగూడ డివిజన్లోని రవీంద్ర నగర్ కాలనీలో వర్షాకాలం ముందస్తు పారిశుద్ధ్య పనులను హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్.పర్యవేక్షించారు,రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని కాలనీలో పేరుకుపోయిన చెత్త చెదారం,చెట్ల కొమ్మలు, కార్మికులతో కలిసి తీయించారు,వర్షాకాలంలో వర్షపు నీరు సాఫీగా వరద కాలువలోకి వెళ్లే విధంగా చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నామని తెలిపారు,ప్రజలు చెత్తను జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోలోనే వెయ్యాలని రోడ్డు పక్కన,ఖాళీ ప్రదేశంలో వేయకూడదని .అన్నారు,ఈకార్యక్రమంలో అధికారులు, ఏఎమ్ హెచ్ ఓ చందిన,కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి,అన్నం రాఘవరెడ్డి,బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్ ,ప్రవంతి తదితరులు పాల్గొన్నారు,

## రైల్వే ట్రాక్ పక్కన అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడి మృతి

### మృతుడి వివరాలను గుర్తించే చర్యలు చేపట్టిన అల్లాపూర్ పోలీసులు

**కూకట్‌పల్లి, జూన్ 10, (నవభూమి ప్రతినిధి) :** రైల్వే ట్రాక్ పక్కన అపస్మారక స్థితిలో ఉన్న గుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు, జూన్ 9వ తేదీన రాత్రి 100 నెంబర్ ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా, అల్లాపూర్ పోలీస్ కానిస్టేబుల్ లాలు నాయక్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. రైల్వే ట్రాక్ పక్కన అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడిని 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతనిని అదే రాత్రి 9:15 గంటల సమయంలో ఆసుపత్రిలో చేర్పించారు. గుర్తు తెలియని ఈ మగ వ్యక్తి వయసు సుమారు 60 సంవత్సరాలుగా ఉండే అవకాశం ఉంది. తెల్లటి జుట్టు, చామనఛాయ రంగు ఉన్న ఈ వ్యక్తి కుడి కాలికి నల్ల దారం కట్టుకుని ఉన్నాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం ఉదయం 3:10 గంటలకు మృతి చెందారు. ఈ మేరకు గాంధీ ఆసుపత్రిలో ఎం ఎల్ సి నంబర్ 54580, ఐ పీ నంబర్ 37099గా నమోదు చేశారు. మృతుడి వివరాలను గుర్తించే చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## పేదల ఆరోగ్య రక్ష సిఎం సహాయనిధి

**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి):** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీ ప్రాంతానికి చెందిన మధుస్మిత జెన (25) కేరాఫ్ జెన సురేంద్ర కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు మధుస్మిత జెన కు 1.40 లక్షల రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్ చేతులమీదుగా బాధిత కుటుంబసభ్యులకు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేదల ఆరోగ్య రక్ష సీఎం సహాయనిధి అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధినివినియోగించుకోవాలన్నారు.



# తూంకుంటలో 100 ఫీట్ల రోడ్డు విస్తరణే చేపట్టండి

### ◆ రాజీవ్ రహదారిపై బాధితుల ఆందోళన

**శామీర్‌పేట, జూన్ 11 (నవభూమి ప్రతినిధి) :** రోడ్డు విస్తరణలో భాగంగా 200 ఫీట్ల రోడ్డు అవసరం లేదని, తూంకుంట పరిధిలో 100 ఫీట్ల రోడ్డు విస్తరణ మాత్రమే చేపట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా ప్రధాన రహదారి విస్తరణ చేయడానికి గత కొంత కాలంగా ప్రతిపాదనలు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.. ఇందులో భాగంగానే అధికారులు గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుంది. బుధవారం తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సదస్సు నిర్వహించి బాధితులతో అధికారులు సమావేశం అయ్యారు. సమావేశంలో బాధితులు అధికారులకు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు 100 ఫీట్ల రోడ్డు సరిపోతుందని, ప్రభుత్వం కావాలనే ప్రజలను ఇబ్బందులకు గురి చేసేందుకు 200 ఫీట్ల రోడ్డు విస్తరణ చేపడుతుందని ఆందోళన చెందారు. ప్రజాభిప్రాయం అంటూ సమావేశాలు పెడుతున్నారని, ప్రజాభిప్రాయానికి అధికారులు ఏమి విలువ ఇస్తున్నారని ప్రశ్నించారు. తూంకుంట పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా అత్యంత విలువగల దుకాణాలు, స్థలం కోల్పోవడంతో జీవనోపాధి కోల్పోతున్నామని బాధితులు ఆవేదన చెందుతున్నారు. అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, 100 ఫీట్ల రోడ్డుతో సరిపోయే దానికి 200 ఫీట్ల విస్తరణ చేపట్టడం సరికాదని బాధితులు స్పష్టం చేశారు. రోడ్డు విస్తరణ బాధితులు ఆవేదనతో ఆందోళనకు గురై గుండెపోటుతో మరణిస్తున్నారని, అయినా అధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే విస్తరణకు ముందుకు వెళుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. బాధితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని వారిని ఒప్పించి ముందుకు వెళ్లాలని డిమాండ్ వస్తుండగా అధికారులు ఎలా స్పందిస్తారో ఉత్కం నెలకొంది.







సమావేశం అనంతరం బాధితులు రాజీవ్ రహదారిపై ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బయటాయించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ రహదారి ప్రాపర్టీ యూనియన్ జేఏసీ చైర్మన్ తూముకుంట సతీష్ గుప్తా, సభ్యులు సూర్య ప్రకాష్ రెడ్డి, చెరుకు విద్యాసాగర్, కాసుల ఈశ్వర్ గౌడ్, తూంకుంట మల్లేష్ గౌడ్, తూంకుంట దేవేందర్ గౌడ్, తుమ్మ చక్రపాణి, తూంకుంట నరసింహ గౌడ్, జ్ఞానేశ్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తులకు పరిమితం కాకుండా

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

### ◆ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**హైదరాబాద్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** దరఖాస్తులకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్యఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు తప్ప అమలుకు నోచుకోవడం లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ.50వేల నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షలా 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్దిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు.ప్రభుత్వం




నిర్లక్ష్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలనిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివ కుమార్ , వంశి తదితరులు పాల్గొన్నారు.

# రెండో ఎంజెపి డిగ్రీ సీట్ల కేటాయింపు

**నవభూమి ప్రతినిధి జూన్ 11:** ఇంటర్ మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు సీటు వచ్చిన విద్యార్థులు జూన్ 17వ తేదీ లోగా రిపోర్ట్ చేయాలి ఎంజేపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలో 2025-26 విద్యా సంవత్సరానికి అర్హత సాధించిన విద్యార్థుల రెండవ జాబితా వెబ్ సైట్ లో అందుబాటులో ఉందని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ జాబితా అభ్యర్థుల మెరిట్, సీటు లభ్యత (సీటు మ్యాట్రిక్స్), వారు ఇచ్చిన ప్రాధాన్యతల ఆధారంగా తయారు చేయబడిందని ఆయన తెలిపారు . విద్యార్థులు తమ సీటు కేటాయింపు స్థితిని అధికారిక వెబ్‌సైట్ https://tgrdccet.cgg.gov.in/TGRDCWEB/ or https://mjptbcwreis.telangana.gov.in ద్వారా తెలుసుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. సీటు కేటాయింపు పొందిన విద్యార్థులు 12.06.2025 నుండి 17.06.2025 లోగా తమకు కేటాయించిన కళాశాలకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు ఇచ్చి అడ్మిషన్ లో తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్ణీత గడువు లోగా తమకు కేటాయించిన కాలేజీ లో రిపోర్ట్ చేయకపోతే సీటు రద్దు అవుతుందన్నారు.ఇంకా సమాచారం కోసం 040-23328266 నంబర్‌కి కాల్ , లేదా mjptbcwreis14@gmail.com కు మెయిల్ పంపించాలని ఆయన కోరారు.



# బాపు వెంటే మేము గులాబీ దళపతికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నుంచి భారీగా తరలిన బిఆర్ఎస్ సైన్యం



**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ గోష్ కమీషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవనున్న నేపథ్యంలో గులాబీ దళపతి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బిఆర్కే భవన్ కు తరలివెళ్లగా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఆర్కే భవన్ వరకు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ నక్సల్స్‌కు తక్షణమే ఇంటి స్థలాలు ఇవ్వాలి

## జై స్వరాజ్ పార్టీ డిమాండ్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 11:** ప్రభుత్వ పిలుపు మేరకు లొంగిపోయిన మాజీ నక్సల్స్ కు తక్షణమే ఇంటి స్థలాలు ఇవ్వాలని జై స్వరాజ్ పార్టీ డిమాండ్ చేసింది. వివిధ సందర్భాలలో ప్రభుత్వం పిలుపు మేరకు అనేక మంది నక్సల్స్ లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిశారని, వారికి ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేదని జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్ పేర్కొన్నారు. హైదరాబాద్లోని గన్ పార్క్ అమర వీరుల స్థూపం వద్ద మాజీ నక్సల్స్ నిర్వహించిన ధర్నాకు జై స్వరాజ్ పార్టీ మద్దతు ఇవ్వడమే కాకుండా వారి తరపున మాట్లాడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే వివిధ సందర్భాల్లో లొంగిపోయిన మాజీ నక్సల్స్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కృష్ణ మోహన్ అన్నారు. మాజీ నక్సల్స్ నిర్వహించిన ధర్నాలో రమేష్, గాజుల యాదగిరి, వి.బాలయ్య, కె. చంద్రమౌళి, టి. భిక్షపతి, గంధమల్ల శ్రీనివాస్, కట్టల విజయలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన అరెకుల సంక్షేమ సంఘం ప్రముఖులు

**హైద్రాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 11:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను అరె కుల సంక్షేమ సంఘం ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎంపీ రవిచంద్రను సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, కన్వీనర్ జెండా రాజేష్, ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు,కో-ఆర్డినేటర్ కౌధాకారి నర్సింగరావు తదితర ప్రముఖులు బుధవారం హైదరాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు.తెలంగాణలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని, ఆర్థిక, సామాజిక,రాజకీయ రంగాలలో బాగా వెనుకబడిపోయామని,తమ సంక్షేమానికి,ఉన్నతికి చేయూత అందించాల్సిందిగా వినతిపత్రంలో ఎంపీ వద్దిరాజును కోరారు



## ఆరోగ్య తెలంగాణ

# అంగన్వాడీలతోనే సాధ్యం : కాంతి వెస్లీ

**జూబ్లీహిల్స్, -నవభూమి:** ఆరోగ్య తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలతోనే సాధ్యమవుతుందని తెలంగాణ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు కాంతి వెస్లి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్‌లోని ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ఇ. అక్కేశ్వర్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులతో, సిబ్బందితో నిర్వహించిన అమ్మ మాట.. అంగన్వాడీ బాట ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. గర్భిణులకు పోషకాహారం అందివ్వడంతో పాటు వారు ఇంటి వద్ద ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచనలు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషణ లోపం.. అతి పోషణ లోపం వున్న పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో మోగనున్న బడి గంట..అంగన్వాడీ కేంద్రాలలో ఇకనుంచి బడి



గంట మోగనుంది. ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టనున్న ఈ విధానాన్ని బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమంలో ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతి వెస్లీ ప్రారంభించారు. అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంతో పాటు ప్లే స్కూల్ విద్య కోసం అన్ని కేంద్రాలకు అందిస్తున్న ఆట వస్తువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో పైలెట్ మెనూగా ఎగ్ బిర్యానీ ని ప్రారంభిస్తున్న ఐ సీ డీ ఎస్ డైరెక్టర్ కాంతి వెస్లి అంగన్వాడీ కేంద్రాలలో వారానికి 2 సార్లు ఎగ్ బిర్యానీ: డీడబ్ల్యూఓ అక్కేశ్వర్ రావు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఇకపై వారంలో రెండు సార్లు ఎగ్ బిర్యానీ పెట్టనున్నారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు కోడిగుడ్లు ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో 4 రోజులు ఉడికించిన కోడి గుడ్లు.. 2 రోజులు ఎగ్ కర్రీ తో భోజనం పెడతారు. అయితే ఇకనుంచి అంగన్వాడీ కేంద్రాలలో ప్లే స్కూల్ పిల్లలకు వారంలో 2 రోజులు ఎగ్ బిర్యానీ పెట్టనున్నారు.

బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా మధ్యాహ్న భోజనం లో ఎగ్ బిర్యానీ పెట్టారు.

## రెవెన్యూ సదస్సులకు స్పందన కరవు.. అధికారులు

# తప్ప రైతులు రాని వైనం

**కందుకూరు-నవభూమి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు స్పందన కరవైంది. ఏ సదస్సులో చూసినా రైతులు కానీ.. ప్రజలు కానీ కనిపించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి తప్పుల తడకగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తొలగించింది. ఆ స్థానంలో భూభారతిని ప్రవేశపెట్టింది. భూభారతిలో ఉన్న చట్టాలను రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో ఈనెల మూడో తేదీన రెవెన్యూ సదస్సు ప్రారంభించారు. ప్రతిరోజు రెండు రెవెన్యూ గ్రామాల్లో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. మండలంలో రెండు బృందాలుగా విభజించి తహసీల్దార్ గోపాల్, నాయబ్ తహసీల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులు 21వ తేదీ వరకు కొనసాగుతాయి .మొదటిరోజు దెబ్బడగూడ, బాచుపల్లి, గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటివరకు మండలంలో దెబ్బడగూడ, బాచుపల్లి పెరుగుగూడ, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళి నగర్, జైత్వారం కాల్వ, మహమ్మద్ నగర్, అన్నోజిగూడ, తిమ్మాయిపల్లి, పంజాగూడ, మీర్ ఖాన్ పేట్, గుమ్మడవెల్లిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సభలకు రైతుల స్పందన నామమాత్రంగా ఉంది. సభలకు రావడానికి రైతులు ఆసక్తిని చూపలేదు. కానీ అధికార పార్టీ నాయకులు మాత్రం ఈ సభల్లో




అత్యుత్సాహం చూపిస్తున్నారు. వారికి ఎలాంటి అధికారిక హోదా లేకపోయినా వేదికలపైనే ఉంటున్నారు. కానీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, తాజా మాజీ ఎంపీటీసీలను మాత్రం వేదికలపైకి ఆహ్వానించడం లేదు. ఈ క్రమంలో ఈ సభలకు రైతులు కూడా కేవలం ఒకరిద్దరు మాత్రమే పాల్గొని వినతి పత్రాలను అందజేస్తున్నారు. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం అస్సలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎక్కడ కూడా తమ సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా సదస్సులను

# 30 వరకు రేషన్ సరుకుల పంపిణీ చేస్తాం.. ఆందోళన వద్దు

**అబిడ్స్, -నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని హైదరాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ.రమేశ్ తెలిపారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ నెల 30వ తేదీలోపు వారి కోటా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచి ఉంటాయని చెప్పారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు దాదాపు 48% కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులను పంపిణీ చేసినట్లు ఏ.రమేశ్ తెలిపారు. ప్రతి కార్డుదారునికి రేషన్ సరుకులు అందేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని.. ఎవరు గాబరా పడాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని కార్డుదారులు రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం విక్రయించిన వారు పట్టుబడితే కార్డు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సాఫ్ట్‌వేర్ లో అనేక మార్పులు తీసుకురావడం వలన ప్రస్తుతం సరుకుల పంపిణీ వేగంగా జరుగుతోందని తెలిపారు.



# కూకట్‌పల్లి కాంగ్రెస్‌కు బండి రమేష్ అన్న బలం,బలగం

## నూతన టీపీసీసీ ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన యుగంధర్ రెడ్డి





**కూకట్‌పల్లి, జూన్ 11, (నవభూమి ప్రతినిధి) :** టీపీసీసీ ఉపాధ్యక్షునిగా నియమితులైన బండి రమేష్‌ను బుధవారం ఆయన నివాసంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కోసం నిరంతరం కృషి చేసే తత్వం ఉన్న రమేష్‌కు ఈ పదవి రావడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా రమేష్ పని చేస్తారనే పూర్తి నమ్మకముందని యుగంధర్ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలపై గళం విప్పి, పార్టీకి నిజమైన సేవ చేయగల నాయకుడిగా బండి రమేష్ పేరు నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బందీగా బాల నర్సింహా, మేడ్చల్ జిల్లా ఫిషెర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, స్కెచ్ వాహజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడ్ మెట్‌లో రూ. 40 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనుల ప్రారంభం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజీ నీరు ప్రవహించేందుకు సుమారు 40 లక్షల రూపాయలు వ్యయంతో డ్రైనేజీ పనులను బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ డ్రైనేజీ నిర్మాణం వల్ల రోడ్లపై పొంగి ప్రవహించే మీరు నేరుగా కాలువల ద్వారా బయటకు వెళ్ళిపోతుంది అన్నారు ఓల్డ్ నేరేడ్ మెట్ లో పలు ప్రాంతాల్లో ఏర్పడిన గుంతలు పూడ్చాలని జి. హెచ్.ఎం.సి అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం ఏ. ఈ నవీన్, రమేష్, సుందర్ యాదవ్, నందు యాదవ్, మురళి గౌడ్, సంతోష్, ఈశ్వర్, భాస్కర్, పవన్, శ్రీరామ్ యాదవ్,బాబు గౌడ్, మాధవ్, బాబాన్ సింగ్, ఏ. కె సింగ్, శంకర్, వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్,మాజీ మంత్రులతో కలిసి ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే పల్లాకు పరామర్శ



**హైద్రాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 11:** ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరామర్శించారు.ప్రమాదవశాత్తు కాలుకు గాయమై సోమాజీగూడ యశోదా ఆస్పత్రిలో చేరిన పల్లాను బుధవారం మధ్యాహ్నం కేసీఆర్ పరామర్శించి, మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా వైద్యులకు కోరారు.ఈ సందర్భంగా కేసీఆర్ వెంట మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్,జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# జేయన్టీయుహెచ్ జేఏసీ డైరీని ఆవిష్కరించిన మంత్రి వెంకట్ రెడ్డి



**కూకట్‌పల్లి, జూన్ 11 (నవభూమి ప్రతినిధి) :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాదు (జేయన్టీయుహెచ్) జేఏసీ డైరీ 2025ని మంగళవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆవిష్కరించారు. తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన నివాసంలో డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...డైరీలో జేఏసీ నేతల చిత్రాలతో పాటు కీలకమైన సమాచారం ఇవ్వడం అభినందనీయమన్నరు. విద్యార్థి నాయకత్వం సామాజిక బాధ్యతతో కూడినదిగా ఉండాలి. విద్యలో రాణిస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ డా. బొట్ల బిక్షపతి, అడ్వైజర్ రమేష్, అధ్యక్షుడు బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, వైస్ ప్రెసిడెంట్ సుకుమార్ రెడ్డి, యూనివర్సిటీ అధ్యక్షుడు ఆదిమల్ల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జెట్ట జ్ఞానేశ్వర్ మృతి పార్టీకి తీరనిలోటు ఎంపిఆర్



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్‌కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్టా జ్ఞానేశ్వర్ మృతి పార్టీకి తీరనిలోటు అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.,

# ఎఎమ్ఎస్ హైస్కూల్‌ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలో పీపీనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్ కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎఎమ్ ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, జై రామ్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ బుచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, గణేష్ మరియు గఫ్ఫార్, అజయ్,అమీర్ అలీ పాల్గొన్నారు.



# పాత్రికేయుల పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో సగం ఫీజు రాయితీ...

## తెలంగాణ సర్కారు నిర్ణయం

**హైదరాబాద్-జూన్11: (నవభూమిప్రతినిధి)** ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరిన హెచ్‌యూజే,టీడబ్ల్యూజేఎఫ్ నాయకులుసానుకూలంగా స్పందిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన హైదరాబాద్ డీఈవో రోహిణిఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసిన హెచ్‌యూజే టీడబ్ల్యూజేఎఫ్ నేతలు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు శుభవార్తను అందించింది.నగరాలు, పట్టణాల్లో విద్య వ్యాపారంగా ,సామాన్య,మధ్యతరగతి వర్గాలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించలేని పరిస్థితులు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో,వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీని ప్రభుత్వం ప్రకటించింది.ఈ మేరకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు రాయితీ కల్పించాలని డీఈవోఆర్.రోహిణియాజమాన్యాలకు సూచించారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఆమె నిన్న విడుదల చేశారు.ఈ అంశంపై హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ హహెచ్‌యూజే టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్,కార్యదర్శి బి. జగదీశ్వర్ చేసిన విజ్ఞప్తి మేరకు డీఈవో రోహిణి సానుకూలంగా స్పందిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఈఓఎస్ ఎంఈవోలు తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా డీఈవో రోహిణికి హెచ్‌యూజే టీడబ్ల్యూజేఎఫ్ నేతలు అరుణ్ కుమార్,జగదీశ్వర్‌లు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఈ అవకాశాన్ని హైదరాబాద్‌లోని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సీల్ చేసిన భవనంలో - ఆర్గాన్స్ హాస్పిటల్

## భవనాన్ని రెండుసార్లు కూల్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డింగ్ యాజమాన్యంపై కేసు నమోదు






**కుత్బుల్లాపూర్ - జూన్ 10:(నవభూమి ప్రతినిధి)** చింతల్ మెయిన్ రోడ్ లో జిహెచ్ఎంసి నిబంధనలను ఉల్లంఘించి సీజ్ చేసిన భవనంలో ప్రైవేట్ ఆస్పత్రి ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న అక్రమ భవనం వద్దకు హైడ్రాధికారులు చేరుకున్నారుఇప్పటికే రెండుసార్లు భవనాన్ని కూల్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటీవల సీజ్ చేశారు. జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణం భవనం లో ఆస్పత్రి ఏర్పాటుచేసిన బిల్డింగ్ యాజమాన్యంపై ఇప్పటికే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అయినా పట్టించుకోని భవన యజమానులు ఫైర్ ఎగ్జిట్ లేకుండా, జిహెచ్ఎంసి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం భవనంలోఆర్ఎన్స్ఎ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. పలు ఫిర్యాదుల మేరకు స్పందించిన హైడ్రాధికారులు భవనం వద్ద దర్యాప్తు ప్రారంభించారు.



## పిసిసి చీఫ్‌ను కలిసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు తోడ్పడాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అంజాద్ పాల్గొన్నారు.

## డైనిజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: సురేశ్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవభూమి)** సూరారం కాలనీ హెూమ్ జెండా వద్ద డ్రైనేజీ నీరు రోడ్డుపై రావడంతో.. ఈరోజు ఉదయం కార్పొరేటర్ స్థలానికి చేరుకొని వాటర్ వర్క్స్ సిబ్బందిని పిలిపించి.. తాత్కాలిక పరిష్కారానికి కృషి చేశారు. ఈ సమస్యపై సురేష్ రెడ్డి మాట్లాడుతూ దీనికి శాశ్వత పరిష్కారం కోసం చర్చిస్తున్నామని వీలైనంత త్వరలో పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు.

## మాజీ సిఎం మద్దతుగా పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మా రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవ భూమి ప్రతినిధి)** కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం ఏర్పాటైన జస్టిస్ పి సి గోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి మద్దతుగా ఎమ్మెల్యేలతో పాటు మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డితో నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారికి మద్దతును పలకడం జరిగింది.



## నాయి బ్రాహ్మణులు మదన్ నాయినికి ఘనంగా సన్మానం



**కుత్బుల్లాపూర్,-జూన్ :11:(నవభూమిప్రతినిధి)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో బుధవారం పంబీ శ్రీనివాస్ నాయి నాయి బ్రాహ్మణుల సమస్యలను వివరించి మదన్ నాయికి పలు సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా మదన్ నాయి మాట్లాడుతూ యావత్ తెలంగాణ నాయి బ్రాహ్మణలు సన్మానించడం జరిగింది. నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక జీవో వచ్చేంతవరకు మదన్ నాయి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రత్యేక జీవో తెస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంబి శ్రీనివాస్, రఘు నాయి, మహేందర్ నాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కమిషన్ విచారణకు బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్



**కుత్బుల్లాపూర్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** కేసీఆర్ కు సంఘీభావంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్న నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ,క త్బుల్లాపూర్ నియోజకవర్గం నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు.

## మైనార్టీలకు రాజీ యువ వికాస్ పథకంలో రుణాలు ఇవ్వాలి

### సయ్యద్ ఫసి హుస్సేన్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 11:**రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా ఓంమేర్ కొత్వాల్ కు రాష్ట్ర మైనార్టీ సీనియర్ నేత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ పసి హుస్సేన్ రాజీవ్ యువ వికాస్ పథకం కింద లక్ష రూపాయల నుండి 50 వేల వరకు ఇచ్చే రుణాల్లో మైనార్టీలకు వర్తింపజేయాలని ఆయన కోరారు ఈ విషయంపై చైర్మన్ కు వినతిపత్రం సమర్పించాలని ఆయన తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ రెండో తేదీ నుంచి రాజీవ్ వికాస్ పథకం కింద రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపినందున వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఉమర్కత్వాల్ అబ్దుల్లా సత్తార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్మన్ ను శాలువాతో సత్కరించారు



## మాజీ సిఎంకు మద్దతుగా తరలివెళ్లిన మాజీ మంత్రి మల్లారెడ్డి





**మేడ్చల్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్‌కే భవన్ వద్దకు భారీ కన్వాయి తో వెళ్లడం జరిగింది. తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగింది. బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్న వేలాది మంది నేతలు, కార్యకర్తలు.

## దళిత రైతులకు ఒక్కొక్కరికి 6 వందల గజాల భూమి ఇవ్వాలి



**మేడ్చల్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ ఆహ్మద్ ని మాజీ మంత్రి మల్లారెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దళితుల భూమీ S No 63/2 to 63/25 లోని 336 భూమిని ల్యాండ్ పులింగ్ వెంటనే చేయాలని కోరడం జరిగింది. అదేవిందంగా దళిత రైతులకు ఒక ఎకరంకు 600 గజాలు చొప్పున స్థలం వెంటనే అలాట్మెంట్ లెటర్ ఇవ్వాలని కోరడం జరిగింది. అందుకు వెంటనే స్పందించిన హెచ్ డిఏ కమిషనర్ సంబంధంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి అంబేద్కర్ సంఘము మాజి అధ్యక్షులు మీసాల కృష్ణసిహెచ్ కుమార్, కే నర్సిహా, సంఘం జనరల్ సెక్రటరీ చంటి శ్రీను, ఉప అధ్యక్షులు ఉపరి విజయ్ పాల్గొన్నారు

## భూ భారతి ద్వారా అందరికి న్యాయం

**ఘట్కేసర్ - జూన్ 11:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ మార్పల్లిగూడెం లో ఏర్పాటు చేసిన భూ భారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఎమ్మార్వో రజినిఈ సందర్బంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదలు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధితసమస్యలనుపరిష్కరిస్తున్నారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తుందని, రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు ,ఉపాధ్యక్షుడు నాగరాజు , ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ , అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

